This Question Paper contains 4 Printed Pages.

**1025** **02T (A)**

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

# TELUGU, Paper-II

*(First Language)*

**Parts A and B**

Time : 2.45 Hours] [Maximum Marks : 40

విద్యార్థులకు సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** విభాగాలుంటాయి.
2. **Part-A** ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలోనే రాయాలి.
3. **Part-B** ప్రశ్నలకు అదే ప్రశ్నపత్రంలోనే జవాబులు రాసి, సమాధాన పత్రానికి జతచేయాలి.
4. మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి వినియోగించాలి.
5. అంతర్గత ఎంపిక వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అని గమనించాలి.

---

**PART – A**

Time : 2 Hours Maximum : 30 Marks

I. అవగాహన – ప్రతిస్పందన. (**12** మార్కులు)

(అ) (1) ఈ క్రింది వాక్యాలను సంఘటన క్రమంలో రాయండి. **1 × 4 = 4**

(అ) రావణుడు మళ్లీ మారీచుని వద్దకు వెళ్లాడు.

(ఆ) రామలక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమం చేరుకొన్నాడు.

(ఇ) జటాయువు రావణుణ్ణి ఎదిరించాడు.

(ఈ) నావదిగిన శ్రీరాముడు సీతారామలక్ష్మణ సమేతుడై వనాలకు బయలుదేరాడు.

(అ) క్రింది అపరిచిత పద్యమును చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4 × 1 = 4

ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కామాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాడె ధన్యుడు సుమతీ !

ప్రశ్నలు :

(2) ఏ విధంగా మాట్లాడాలి ?

(3) మనసుకు బాధ కలిగించేవి ఏవి ?

(4) ఈ పద్యంలో ఇతరుల మనసు అనే అర్థానిచ్చే పదం ఏది ?

(5) పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

(ఇ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × ½ = 2

వారానికో రోజు ఉపవాసం చేయడం మంచిది. క్రమం తప్పకుండా ఉపవాసం చేసేవాళ్లు ఆరోగ్యంగా ఉంటారు. వీటికి కారణాలను అట్లాంటాలోని జార్జియా స్టేట్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వివరించారు. ఉపవాసం చేయడం వల్ల బీటా హైడ్రాక్సీ బ్యుటీరేట్ అనే కీటోన్ ఉత్పత్తి అవుతుంది. దీని వల్ల వృద్ధాప్యం దరిచేరదనీ యౌవనోత్తేజంతో ఉంటారని కూడా చెబుతున్నారు. అంతేకాకుండా వయసుతోపాటు వచ్చే హృద్రోగం, క్యాన్సర్, అల్జీమర్స్ వంటివి రావడం కూడా తగ్గుతుందని చెబుతున్నారు.

ప్రశ్నలు :

(6) ఉపవాసాలపై పరిశోధన చేసిన వారెవరు ?

(7) ఉపవాసం నెలకు ఎన్నిరోజులు చేయడం మంచిది ?

(8) వృద్ధాప్యాన్ని దరిచేరనీయనిదేది ?

(9) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి

(ఈ) కింది సంభాషణను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × ½ = 2

బుద్ధుడు : ప్రపంచంలో అతి పదునైన వస్తువేది ?

శిష్యులు : ఖడ్గం

బుద్ధుడు : ప్రపంచంలోని అతి పదునైనది మానవుని నాలుక. అతి సులువుగా ఇతరులను అనాలోచితంగా బాధించ గలదు.

బుద్ధుడు : ప్రపంచంలోనే అతిపెద్ద పదార్థం ఏది ?

శిష్యులు : భూమి, విశ్వం.

బుద్ధుడు : కాదు, అతిపెద్ద పదార్థం కోరిక. మనుషులు వాటిలో మునిగి తేలుతూ, అవి నెరవేరకపోతే దుఃఖం లోనే మునిగి నిజమైన ఆనందాన్ని కోల్పోతారు.

బుద్ధుడు : ప్రపంచంలో అత్యంతబలమైనది లేక బరువైనది ఏది ?

శిష్యులు : ఇనుము, ఏనుగు.

బుద్ధుడు : ప్రపంచంలో బరువైనది, దృఢమైనది ప్రమాణం లేదా మాట. ఇది ఎవరికన్నా సులువుగా ఇచ్చేయ గలిగేది, కాని నిలబెట్టుకోవడంలో కష్టతరమైనది.

ప్రశ్నలు :

(10) దుఃఖానికి కారణం ఏమిటని బుద్ధుడన్నాడు ?

(11) నాలుక వల్ల కలిగే అనర్థం ఏమిటి ?

(12) ప్రపంచంలో అతి బరువైన వస్తువేదని బుద్ధుని భావన ?

(13) పై సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (**18** మార్కులు)

(ఉ) క్రింది ప్రశ్నలకు **నాలుగు** వాక్యాలలో జవాబులు రాయండి. 2 × 2 = 4

(14) దశరథుని పాత్ర స్వభావం రాయండి.

(15) 'క్రూరులైన దుష్టులతో పరిహాసం పనికి రాదు' అని శూర్పణక విషయంలో రాముడు పలికిన దానిని బట్టి మీరేమి గ్రహించారు ?

(ఊ) క్రింది ప్రశ్నలకు **పది, పన్నెండు** వాక్యాలలో జవాబులు రాయండి. **1 × 4 = 4**

(16) మానవ సంబంధాల గొప్పతనాన్ని వివరించిన రామాయణం యొక్క ప్రాశస్త్యాన్ని విశ్లేషించండి.

(లేదా)

రామ లక్ష్మణులు సిద్ధాశ్రమం చేరుకొన్న ప్రయాణ విశేషాలు వివరించండి.

(ఋ) క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు **పది** వాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి. ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు తప్పకుండా సమాధానం రాయాలి. **2 × 5 = 10**

(17) మీ పాఠశాలకు వచ్చిన ఒక కవిని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళిని తయారు చేయండి.

(లేదా)

కిలకిలలాడే పక్షులతో కలకలలాడే పల్లెటూరిలో మీకు నచ్చిన ఒక ప్రకృతి దృశ్యాన్ని వర్ణించండి.

(18) చూడా కర్ణునికి, వీణా కర్ణునికి మధ్య జరిగిన మాటలను సంభాషణ రూపంలో రాయండి.

వీణా కర్ణుడు : చూడా కర్ణా ! ఏమిటి ? పైకి చూస్తూ, నేల మీద కర్రతో కొడుతున్నావు ?

చూడా కర్ణుడు : ఒక ఎలుక ప్రతిరోజూ ----------

(లేదా)

మహిళల పట్ల చూపుతున్న వివక్షలను, వారిమీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ, మహిళలకు ధైర్యం కలిగించేలా ఒక కరపత్రం తయారు చేయండి.

This Question Paper contains 4 Printed Pages.

**1026** **02T (B)**

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

## TELUGU, Paper-II

*(First Language)*

**Parts A and B**

Time : 2.45 Hours] [Maximum Marks : 40

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part-B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంలోనే రాసి, **Part-A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

| విద్యా ప్రమాణాలు | అవగాహన ప్రతి స్పందన | వ్యక్తీకరణ సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-13 | 14-18 | 1-20 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ____________________ క్రమ సంఖ్య : ______________

**PART – B**

Time : 30 minutes Marks : 10

**III.** భాషాంశాలు (పదజాలం–వ్యాకరణాంశాలు) (10 మార్కులు) 20×½ =10

ఈ క్రింద ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.

1. అనృతమాడుట కంటె మౌనము మేలు. (ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి.) [ ]
   (A) అనృత మాడుట కంటెను మౌనమ్ము మేలు.
   (B) అనృతం ఆడడం కంటె మౌనం మేలు.
   (C) అనృతంబాడుట కంటె మౌనము మేలు.
   (D) అనృతమ్మాడుట కంటె మౌనంబు మేలు.

2. మా యాజ్ఞన్ గమనింపవో ? (ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి) [ ]

(A) మా ఆజ్ఞని గమనింపవా ?
(B) మా యాజ్ఞ గమనింపవే ?
(C) మా యాజ్ఞను గమనింపుమా !
(D) మా యాజ్ఞ గమనింపుడు !

3. రాజులు కూడా జైన మతాన్ని అవలంబించారు. (కర్మణి వాక్యం గుర్తించండి) [ ]

(A) రాజులచేత కూడా జైన మతం అవలంబించారు.
(B) జైన మతం కూడా రాజులు అవలంబించారు.
(C) జైన మతంచేత రాజులు అవలంబించబడ్డారు.
(D) జైన మతం.రాజులచేత కూడా అవలంబించబడింది.

4. ప్రత్యక్ష ఫలం ప్రజాసముదాయం చేత కోరబడదు. (కర్తరి వాక్యం గుర్తించండి) [ ]

(A) ప్రజా సముదాయం ప్రత్యక్ష ఫలం కోరింది.
(B) ప్రజా సముదాయం ప్రత్యక్ష ఫలమును కోరుతోంది.
(C) ప్రజా సముదాయం ప్రత్యక్ష ఫలాన్ని కోరదు.
(D) ప్రజా సముదాయం ప్రత్యక్ష ఫలం కోరగలదు.

5. "నాకు వసింప తగదు", అని హిరణ్యకుడన్నాడు. (పరోక్ష కథనం గుర్తించండి) [ ]

(A) తను వసించనని హిరణ్యకుడన్నాడు.
(B) తనకు వసింప తగదని హిరణ్యకుడన్నాడు.
(C) తనకు వసించడం తగవని హిరణ్యకుడన్నాడు.
(D) తనకు వసించుట ఇష్టం లేదని హిరణ్యకుడన్నాడు.

6. తామంతా కుటుంబ స్త్రీలం కామా ? అని శ్యామల గారన్నారు. (ప్రత్యక్ష కథనం గుర్తించండి) [ ]

(A) "మేమంతా కుటుంబ స్త్రీలం కామా ?" అని శ్యామల గారన్నారు.
(B) "మనమంతా కుటుంబ స్త్రీలం కామా ?" అని శ్యామల గారన్నారు.
(C) "తామంతా కుటుంబ స్త్రీలం కామా ?", అని శ్యామల గారన్నారు.
(D) "మీరు, మేము అంతా కుటుంబ స్త్రీలంకామా". అని శ్యామల గారన్నారు.

7. హనుమంతుడు పర్వతమెక్కాడు – (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) [ ]

(A) హనుమంతుడు పర్వతమెక్కుట లేదు.

(B) హనుమంతుడు పర్వతమెక్క లేడు.

(C) హనుమంతుడు పర్వత మెక్కుట కష్టం.

(D) హనుమంతుడు పర్వత మెక్క లేదు.

8. మా కంటె సీరియస్‌గా ఆలోచించి, ప్రశ్నించి, సలహాలిచ్చారు. (ఇది ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) సంయుక్త వాక్యం (B) సంశ్లిష్ట వాక్యం

(C) సామర్థ్యార్థక వాక్యం (D) ప్రార్థనార్థక వాక్యం

9. క్రింది వానిలో 'శత్రర్థకం' గుర్తించండి. [ ]

(A) విని (B) వినగలడు

(C) వింటూ (D) వినక

10. వలదైన చేనుదున్న వద్దు. (ఇది ఏ వాక్యమో గుర్తించండి) [ ]

(A) నిషేధార్థక వాక్యం (B) ప్రార్థనార్థక వాక్యం

(C) విధ్యర్థకం (D) సామర్థ్యార్థక వాక్యం

11. క్రింది వానిలో విధ్యర్థక వాక్యం గుర్తించండి. [ ]

(A) చదవ గలరు (B) చదవండి

(C) దయచేసి చదవండి (D) చదువుతున్నారు

12. చంపకవతి అను పట్టణము గలదు. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]

(A) సంయుక్త వాక్యం (B) చేదర్థక వాక్యం

(C) సామాన్య వాక్యం (D) సామార్థ్యార్థక వాక్యం

13. వెన్నెల కాలంలో రాత్రింబవళ్లు వెలుగుంటుంది. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]

(A) చేదర్థక వాక్యం (B) సంశ్లిష్ట వాక్యం

(C) సంయుక్త వాక్యం (D) నిషేధార్థక వాక్యం

14. వానలు వస్తే పంటలు పండుతాయి. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) [ ]

(A) సంయుక్తం (B) చేదర్థకం

(C) సామర్థ్యార్థకం (D) విధ్యర్థకం

క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో తెలపండి.

15. గుండెలు బరువెక్కడం : ______________________

______________________

16. గత జల సేతు బంధనం : ______________________

______________________

17. భగీరథ ప్రయత్నం : ______________________

______________________

క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.

18. కను విప్పు : ______________________

______________________

19. తునాతునకలు : ______________________

______________________

20. పునీతం : ______________________

______________________